IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

# నరసింహ శతకం – మానవతా విలువలు

ఆర్.రామ కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్.

ఎంఎన్ఆర్ టీచర్ ఎడ్యుకేషన్ కాలేజీ కూకట్‌పల్లి, హైదరాబాద్.

**వ్యాససంగ్రహం:**

సంస్కృత వాఙ్మయం సాహిత్య ప్రక్రియల నుండి తెలుగుకు తెచ్చుకున్న ప్రక్రియలలో శతకం ఒకటి. సంస్కృత ప్రాకృతిక వాఙ్మయ శతక ప్రక్రియకు తెలుగు శతక ప్రక్రియ ప్రతిబింబమే అయినా, తెలుగులో ఎన్నో నూతన పోకడలు పోయి ప్రత్యేకతను అందిపుచ్చుకున్నది . నన్నయ కాలం నుండి నేటి ఆధునిక కవితా యుగం వరకు అవిచ్ఛిన్నంగా ఆదరింపబడుతున్న ప్రక్రియ శతకం. శతకాలు పురాణాలంగా కథా ప్రధానాలు కావు. ప్రబంధాలుగా వర్ణనా విధానాలు లేవు. గేయాల మాదిరిగా సంగీత ప్రధానమైనవి కావు. ఇవి కేవలం వముక్తకాలు. అంటే ఏ పద్యానికి ఆపద్యం ప్రత్యేకంగా విడివిడిగా ఉంటాయి. మొత్తం శతకంలో ఏక సూత్రత ఉంటుంది. కవి యొక్క స్వీయ అనుభవం ప్రతి పద్యంలో కనిపిస్తుంది. తెలుగులో పాల్కురికి సోమనాథుడి నుంచి శతక రచన కొనసాగుతుంది. ప్రాచీనకాలంలో ఉన్నంత విస్తృతంగా కాకపోయినా ఆధునిక కాలంలో కూడా శతక రచన జరుగుతుంది. ఈ శతకాలలో చాలా వరకుఏదో ఒక సందేశం, ఉపదేశాలు అంతర్లీనంగా ఉంటాయి. అది భక్తి, నీతి, మానవీయత, ఆధ్యాత్మికత, సాంఘిక దురాచారాలు,మూఢనమ్మకాలు, వేదాంతం, శృంగారం ఇలా అనేక విషయాలను శతక సాహిత్యం ప్రతిబింబిస్తుంది.వీటిలో మానవీయ విలువలతో కూడిన శతకాలు వ్యక్తి వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. అయిన నేడు పెడదారి పడుతున్న యువతకు వీటిని బోధించవలసిన అవసరం ఉన్నది. ఇటువంటి గొప్పదయిన శతక సాహిత్యంలో నరసింహ శతకం ఒకటి. ఈ శతకంలోని మానవతా విలువలను తెలియజేస్తూ, విశ్లేషణాత్మకంగా వివరించటం కోసం ఈ వ్యాసం రాయటం జరిగినది.

**కీలక పదాలు:** శతకం, శతక సాహిత్యం, మానవత్వం, నీతి, విలువలు.

## 1.1 ఉపోద్ఘాతం:

ఒక వ్యక్తి పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసంలో సుభాషితాల పాత్ర చాలా ఉంది. ప్రాచీన కాలం నుండి నేటి వరకు ఎందరో కవులు శతకాలనం రాయటం జరుగుతున్నది. అప్పటి నుండి ఇప్పటి వరకు అవి వ్యక్తుల వ్యక్తిత్వాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలలో ఆంగ్ల భాషా, మాధ్యమ ప్రభావం మూలంగా సుభాషితాలను నామమాత్రముగా, కేవలం పరీక్షల కోసమే చదువుతున్నారు. మరియు వాటిని మన జీవితాలకు చాలా తక్కువగా అన్వయించుకోవటం జరుగుతుంది. చాలా వరకు కవులు తమ జీవితాలను, లోకం పోకడలను తెలియజేస్తూ మనము ఏవిధముగా ఉండాలో చెప్పారు. వాటి సారాన్ని గ్రహించి మసలుకున్న మానవుడు మహానీయుడే అవుతాడు.

## 1.2 శతక సాహిత్యం:

శతకము అనగా వంద పద్యాలతో రచించే ఒక సాహితీ ప్రక్రియ. ఈ శతక ప్రక్రియలో కనీసం వంద (నూరు) పద్యాలు ఉండును ఒకటే మకుటము గల పద్యాలు. ఆంధ్ర వాఙ్మయమున శాఖోపశాఖలుగా వికాసము చెంది కావ్య ప్రక్రియలలో ఒకటి శతకం. సంస్కృత, ప్రాకృతిక ప్రక్రియలను అనుసరించి తెలుగు శతక రచన ఆరంభమై, కాలక్రమమున విశిష్టమైన సాహితీ ప్రక్రియగా తెలుగు సాహిత్యంలో స్థానం సంపాదించినది. ఇతర సాహిత్య ప్రక్రియలు కేవలం పండితులకు పరిమితము అయిన కాని, ఈ శతకాలు మాత్రం సామాన్య ప్రజానీకానికి ఆదరణ కలిగి ఉన్నాయి. ఇలా తెలుగులో శతక సాహిత్యము పండితులకు, పామరులకు వారధిగా నిలిచింది . ఇతర సాహిత్య ప్రక్రియలకు ఉన్న అలంకారిక, లాక్షణిక నియమాలు ఈ శతక సాహిత్యానికి లేవు. ఛందస్సుకు అనుగుణంగా

ఉంటే చాలు. విషయాన్ని ఒక పద్యంలో వివరించవచ్చును. ఏదో ఒక కథ చెప్పాలనీ, ముగింపు ఉండాలనీ నియమం అనేది లేదు కన ఎక కవికి పూర్తి స్వేచ్ఛ ఉంతుంది. ఆడంబరం అనేది లేకుండా సున్నితమైన పదాలతో ప్రజల నాలుక పైన తిరుగుతాయి. సందర్భాను సారంగా, సమయానుకులంగా, శతక పద్యాలు సామాన్య ప్రజల లోకి వెళ్ళి వారి జీవితాలను, వ్యక్తిత్వాలను ప్రభావితం చేస్తాయి. శత కాలు క్లుప్తంగా విషయాన్ని విడమరచి చెప్పేటువంటి సాధనాలు. అందుకే ఇవి ప్రజా కవిత్వముగా ఆదరణ కలిగి ఉండును.

## 1.3 విషయ వివరణ:

శతకములో ప్రతి పద్యానికీ చివరలో ఒక పాదము గానీ, ఒక పదం గానీ, పూర్తి చరణము గానీ ఉండటం ప్రధాన లక్షణం. దీనినే మ కుటము అంటారు. శతకానికి ఉండవలసిన లక్షణాలను ముఖ్యంగా సంఖ్యా నియమము, మకుట నియమము, వృత్త నియమము, రస నియమము, భాషా నియమము. “భూషణవికాస శ్రీధర్మ పురనివాస దుష్టసంహార నరసింహ – దురితదూర” అనే మకుటంతో కాకు త్థ్సం శేషప్ప కవి నరసింహ శతకం అనే భక్తి శతకం వ్రాసారు. ఈ మకుటం యొక్క అర్థం అలంకారాలతో విలసిల్లేవాడా, ధర్మపురి యందు వెలసిన వాడా, దుష్ట సంహారం కావించిన వాడా, పాపములను దూరం చేయువాడా నరసింహా! అని అర్థం. ఇతను 18 వ శ తాబ్దానికి చెందిన కవి. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా లోని ధర్మ ధర్మపురి ప్రాంతానికి తెలుగు కవి. 18 వ శతాబ్ధికి చెందినవాడ ు. ధర్మపురిలోని నరసింహస్వామికి జీవితాన్ని అంకితం చేసినవాడు. ఆ స్వామిపై అనేక రచనలు చేశాడు. శతక సాహిత్యంలో ప్రము ఖ స్థానం పొందిన నరసింహ శతకం ఒకటి. ఇతను చాత్తాద శ్రీ వైష్ణవ బ్రాహ్మణ కులానికి చెందిన ప్రఖ్యాత కవి. ఈ శతకం సీస పద్యాలతో రచించబడిన ద్విపాద మకుట శతకం. ఈ శతకం ఆధారంగా ఈ కవి పేదవాడనీ, భక్తుడనీ, దేశపరిస్థితులను ఎరిగిన వా డనీ తెలుస్తున్నది. ఈ శతక పద్యములలో శ్రీ మహా విష్ణువు సంబోధించడంలో మృదుత్వం, కాఠిన్యం, బెదిరింపు, కోపమును చూపి స్తూ తన భక్తిని ప్రకటించుకున్నాడు.

### 1.3.1 మానవతా విలువలు:

మానవుడు ఒక సంఘ జీవి. ఈ సమాజంలో సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకొని, సామాజి కంగా ఉన్నటువంటి నియమాలను నిర్వర్తించటమే మానవీయత. జన్మమును ప్రసాదించిన తల్లిదండ్రులను, మన చుట్టూ ఉండేటువం టి ఇరుగుపొరుగు వారి పట్ల ఆదరాభిమానాలు, సన్నిహితులను, మిత్రులను మారిచిపోరాదని, పశు, పక్షి, వృక్షాది పట్ల దయ,ప్రేమ, క రుణ కలిగి ఉండాలి. పంచ భూతాల యందు దైవ భావన కలిగి వాటిని సరియైన విధంగా ఉపయోగించుకోవాలని మనకు చెప్పేవే వ ూనవతా విలువలు.

### 1.3.2 సమాజానికి మానవతా విలువలకు గల సంబంధం:

సమాజంలో శాంతి, సామరస్యం మరియు అభివృద్ధికి మానవతా విలువలు అనేవి మూలస్థంబాలు. ప్రేమ, సత్యం, అహింస, గౌరవం వంటి విలువలు సమాజంలో వ్యక్తుల మధ్య సత్సంబంధాలను బలపరుస్తూ, మనిషిని జంతువు ప్రవృత్తి నుండి మానవత్వానికి మారు స్తాయి. ఇవి సామాజిక ఐక్యతకు, నైతిక ప్రవర్తనకు మార్గదర్శనంగా పనిచేస్తాయి. మానవ విలువలు అనేవి నైతికత మరియు నీతి సమ ాజంలో చట్టాలు, నిబంధనలను రూపొందించడానికి, వ్యక్తిని ఒక మంచి పౌరుడిగా మార్చడానికి ఉపయోగపడతాయి.నిజాయితీ, కరు ణ, క్షమాగుణం వంటి విలువలు సమాజంలో సంఘర్షణలను తగ్గించి, శాంతిని, సమతుల్యతను పెంపొందిస్తాయి. మానవతా విలువల ు గల వ్యక్తులు ఇతరులకు సహాయం చేయడం, అన్యాయాన్ని ఎదిరించడం వంటి సామాజిక బాధ్యతలను కలిగి ఉంటాయి. ప్రస్తుత స మాజంలో భౌతికవాదం పెరగడంతో మానవతా విలువలు తగ్గిపోయి, అమానుషం, అరాచకం పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితు ల్లో విలువలను పునరుద్ధరించడం ద్వారా మాత్రమే సమాజానికి మంచి భవిష్యత్తు సాధ్యమవుతుంది.

### 1.3.2 నేటి యువతరానికి మానవతా విలువల ప్రాముఖ్యత.

ఈనాడు తొందరగా మార్పు చెందుతున్న సాంకేతిక సమాజంలో మానవతా విలువలు (దయ, నిజాయితీ, గౌరవం, కరుణ) యువతకు చాలా అవసరం. ఇవి వ్యక్తిగత వికాసానికి, సమాజ శ్రేయస్సుకు, సామాజిక సమతుల్యతకు, మానసిక ఆరోగ్యానికి మరియు మూర్తిమ త్వ వికాసానికి అవసరం పడతాయి. అవినీతి, అనైతిక పద్ధతులు పెరుగుతున్న ప్రస్తుత కాలంలో, మానవతా విలువలు యువతను సరైన పద్ధతులలో నడిపిస్తాయి. విలువలు లేని యువత పెడదారి పట్టే ప్రమాదం పొంచి ఉంది. పాఠశాలలో, కళాశాలలో విద్యతో పాటు నైతిక విలువలు, మానవీయ విలువల గూర్చి పాఠ్యాంశాలు పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆచరణలో ఉండటం వల్లనే సమ

రాజంలో మార్పు వస్తుంది. వ్యక్తులు తమ తమ భాధ్యతలను మరిచిపోవడం, చదువును నేర్చుకోవటం అనేది కేవలం ధనార్జన కోసమే అని భావించటం వల్ల యువత చాలా వరకు దురలవాటుకు భానిసగా మారుతున్నారు. వారిని సరియైన దారిలో పెట్టవలసిన భాధ్యత మన సభ్య సమాజం మీద ఉన్నది.

**1.4 శతక సాహిత్యంలో మానవతా కోణం:**

**తల్లిగర్భమునుండి – ధనము తే డెవ్వడు**

**వెళ్లిపోయిననాడు – వెంటరాదు**

**లక్షాధికారైన – లవణ మన్నమె కాని**

**మెఱుగు బంగారంబు – మ్రింగబోడు**

**విత్త మార్జనజేసి – విఱ్ఱవీగుటె కాని**

**కూడబెట్టిన సొమ్ము – కుడువ బోడు**

**పొందుగా మఱుగైన – భూమిలోపల బెట్టి**

**దానధర్మము లేక – దాచి దాచి**

**తుదకు దొంగల కిత్తురో – దొరల కవునొ**

**తేనె జుంటీగ లియ్యవా – తెరువరులకు?**

**భూషణవికాస! శ్రీధర్మ – పురనివాస!**

**దుష్టసంహార! నరసింహ – దురితదూర!** ( 15 వ పద్యం)

మనుషులు తల్లి గర్భం నుండి జన్మించేటప్పుడు ఎటువంటి సంపదను మూటగట్టుకుని భూమిపైకి రారు. అలాగే మరణించిన తర్వాత ఈ లోకాన్ని విడిచి వెళ్ళేటప్పుడు కూడా తాము సంపాదించిన ధనం తనతో వెంట తీసుకొని వెళ్లరు. లక్షాధికారులు అయినా పేదవార ం అయిన సరే తినేది కేవలం అన్నమే కానీ బంగారాన్ని తినరు. కాబట్టి, ధనం మీద అతిగా ఆశ పెంచుకోకుండా, ధనము సంపాదించ టమే ధ్యేయంగా ఉండకుండా ఉన్నదానితో తృప్తి చెంది, ఇతరులకు సహాయం, ధానం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండాలి.

**తల్లిదండ్రులు భార్య – తనయు లాప్తులు బావ**

**మఱదు లన్నలు మేన – మామగారు**

**ఘనముగా బన్ధువుల్ – గల్గినప్పటికైన**

**దాను దర్లగ వెణ్ణ – దగిలి రారు**

**యముని దూతలు ప్రాణ – మపగరిఇన్చుక పోగ**

**మమతతో బోరాడి – మాన్పలేరు**

**బలగ మన్దఱు దుఃఖ – పడుట మాత్రమె కాని**

**యిఇన్చుక యాయుష్య –– మియ్యలేరు**

**చుట్టములమీది భ్రమదీసి – చూర జెక్కి**

**సన్తతము మిమ్ము నమ్ముట – సార్థకమ్ము.**

**భూషణవికాస । శ్రీధర్మ – పురనివాస ।**

**దుష్టసంహార । నరసింహ – దురితదూర ।** (21 వ పద్యం )

తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు, ఆత్మీయులు, బావమరదులు, అన్నదమ్ములు, మేనమామలు, ఇలా చాలా మంది బంధువులు ఉన్నప్పటికీ, మనిషి ఈ లోకాన్ని విడిచి వెళ్ళేటప్పుడు ఎవరు కూడా శ్మశానానికి వెంట రారు. యముని దూతలు ప్రాణాలను తీసుకువెళుతుంటే, బంధువులెవరూ ప్రేమతో పోరాడి వారిని ఆపడం జరగదు. నీ చుట్టూ ఉన్న బంధువులందరూ కేవలం దుఃఖపడగలరే తప్పా, మరణించే వ్యక్తికి ఒక్క క్షణం కూడా అదనపు ఆయుష్షును పోయలేరు. కాబట్టి, వ్యక్తుల పట్ల ఈర్ష్య, అసూయ పెంచుకోకుండా సమాజంలోని మనుషులతో సామరస్యం ఉంటూ ఉన్నతమైన మనుషులుగా జీవించాలి. ఈనాటి మనుషులు పెద్దల పట్ల గౌరవ, మర్యాదలు లేకుండా విచ్చల విడిగా తిరుగుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.

**అధిక విద్యావన్తు – లప్రయోజకులైరి**

**పూర్ణశుణ్ణలు సభా – పూజ్యులైరి**

**సత్యవన్తులమాట – జన విరోధమ్బాయె**

**వదరుబోతులమాట – వాసికెక్కె**

**ధర్మవాదనపరుల్ – దారిద్ర్యమొన్దిరి**

**పరమలోభులు ధన – ప్రాప్తులైరి**

**పుణ్యవన్తులు రోగ – భూత పీడితులైరి**

**దుష్టమానవులు వ – ర్ధిష్ణులైరి**

**పక్షివాహన । మావఙ్టి – భిక్షుకులకు**

**శక్తిలేదాయె నిక నీవె – చాటు మాకు.**

**భూషణవికాస । శ్రీధర్మ – పురనివాస ।**

**దుష్టసంహార । నరసింహ – దురితదూర ।** (26 వ పద్యం )

గొప్పగా చదువుకున్న వారు నిశ్శబ్దంగా ఉండటం వారి యొక్క అజ్ఞానం కాదు, అది వారి నిబ్బరం. నిజమైన జ్ఞానం ఎప్పుడూ ఆర్భాటం చేయదు. మూర్ఖులకు సభల్లో లభించే గౌరవం కేవలం తాత్కాలికం మాత్రమే. లోతైన జ్ఞానం ఉన్నవారికి లభించే గుర్తింపు తరతరాలు నిలిచిపోతుంది. నిజం మాట్లాడేవారిని సమాజం మొదట్లో వ్యతిరేకించినా, చివరకు చరిత్ర వారినే గౌరవిస్తుంది. చేదుగా ఉన్నా నిజమే చివరకు గెలుస్తుంది అని తెలుసుకోవాలి. అర్థం లేని మాటలకు లభించే విలువ నీటి బుడగ వంటిది. సరైన నైపుణ్యం, విలువలు ఉన్న వ్యక్తికి తగిన సమయం వచ్చినప్పుడు స్థిరమైన విజయం దక్కుతుంది. ప్రస్తుత పరిస్థితులు మిమ్మల్ని నిరుత్సాహపరిచినా, మీ జ్ఞానాన్ని, నిజాయితీని వదులుకోకండి. ప్రపంచం ఎలా ఉన్నా, మీ వ్యక్తిత్వం మీ విజయానికి పునాది వంటిది.

**అతివిద్యనేర్చుట – అన్నవస్త్రములకే**

**పసుల నార్జిఇష్టుట – పాలకొఱకె**

**సతిని బెణ్డాడుట – సంసార సుఖముకే**

**సుతుల బోషిఇష్టుట – గతులకొఱకె**

**సైన్యముల్ గూర్చుట – శత్రుజయమునకే**

**సాము నేర్చుటలెల్ల – చావుకొఱకె**

**దానమిచ్చుటయు ముం – దటి సఞ్చితమునకే**

**ఘనముగా జదువుట – కడుపు కొఱకె**

**యితర కామమ్ము గోరక – సతతముగను**

**భక్తి నీయన్డ నిలుపుట – ముక్తి కొఱకె**

**భూషణవికాస । శ్రీధర్మ – పురనివాస ।**

**దుష్టసంహార । నరసింహ – దురితదూర ।** (31 వ పద్యం )

చదువు మనకు కేవలం అన్న వస్త్రాలను ఇవ్వడం తోనే సరిపోదు. సమాజంలో తలెత్తుకుని బ్రతికే ఆత్మగౌరవాన్ని మరియు ఒకరిపై ఆ ధారపడకుండా ఉండేటువంటి స్వయంశక్తిని అందిస్తుంది. మనిషికి జ్ఞానం పెరగడం వల్ల ఏది మంచి, ఏది చెడు అని ఆలోచించే వి చక్షణ శక్తి లభిస్తుంది. పిల్లలను పెంచడం అంటే కేవలం పుణ్యం కోసమే కాదు, మన విలువలను, సంస్కృతిని ముందు తరానికి అంది ంచే ఒక గొప్ప బాధ్యత. వారు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడమే అసలైన విజయం. కనీసం పదిమందికి సహాయం చేస్తూ, సమాజంలో ఆకలిని, కష్టాన్ని తగ్గించాలి.

## 1.5 ముగింపు:

"మానవ సేవయే మాధవ సేవ". మానవత్వం లేని మతం, నైతికత లేని విద్య వ్యర్థం. సత్య, ధర్మాలను పాటిస్తూ, తోటివారికి సహాయ పడుతూ జీవించడమే నిజమైన మానవతా విలువ.సత్యం, ధర్మం, ప్రేమ, కరుణ మరియు అహింస వంటి మానవతా విలువలు కేవల ం మాటలకే పరిమితం కాకుండా, ఆచరణలో పెట్టాలి. మానవత్వం లేని మనిషి జంతువుతో సమానం. నేటి యాంత్రిక జీవనంలో ఈ విలువలను పాటించడం ద్వారానే వ్యక్తిగత వికాసం, శాంతి యుత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. విలువలతో కూడిన జీవితమే నిజమైన సార్థకతను పొందుతుంది. మతాల కంటే మానవత్వం గొప్పది; ప్రేమ, దయ, కరుణ మానవ ఆదర్శాలు. విలువలను అన్వం ఎంచుకోవడం ద్వారా, మన సంబంధాలను బలోపేతం చేసుకుని ఉన్నతమైన జీవితాన్ని గడపవచ్చు. యువత ఈ విలువలను పుణికి పుచ్చుకుని, సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సృష్టిలో ప్రతి వస్తువు, ప్రాణి ఒక నియమానికి లోబడి ఉన్నట్లు, మనిషి కూడా మానవీయ విలువలతో పరిపూర్ణతను సాధించాలి

## 1.6 ఆధార గ్రంథాలు

1. నేదూరి గంగాధరం, శ్రీ నరసింహ శతకం, కొండపల్లి వీర వెంకయ్య ప్రచురణ, శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి 1945.

2. సింగిరెడ్డి నారాయణ రెడ్డి, ఆధునికాంధ్ర కవిత్వం( సంప్రదాయములు -- ప్రయోగాలు), విశాలాంధ్ర ప్రచురణలు,హైదరాబాద్ 1999.

3. నవ వసంతం-3, 8 వ తరగతి-తెలుగు వాచకం, తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్ 2025,